## ఎస్ఎఫ్ఐ 17వ అఖిల భారత మహాసభలు

# జయప్రదం చేయండి



**శామ్, డిసెంబర్01(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం స్థానిక కమ్మవారి కల్యాణ మండపంలో ఎస్ఎఫ్ఐ పూర్వ విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్,ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 13 నుండి 16 వరకు జరగనున్న 17వ అఖిల భారత మహాసభల గోడ పత్రిక ఆవిష్కరించారు.ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి, ప్రస్తుత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి వెంకట్ మాట్లాడుతూ విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క, నిరంతరం విద్యార్థుల సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించే ఎస్ఎఫ్ఐ 17వ అఖిలభారత మహాసభలు తెలంగాణ రాష్ట్రంలో జరగడం ఆనందించదగ్గ విషయం అన్నారు.ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునేందుకు పాలక ప్రభుత్వాలపై ఎస్ఎఫ్ఐ నిర్వహించిన పోరాటాలు అనేకం అనీ,వందలాది మంది ఎస్ఎఫ్ఐ విద్యార్థులు తమ ప్రాణాలొడ్డి పోరాడారనీ, లాఠీలు, తూటాలు, ప్రభుత్వ నిర్బంధాల ముందు చాతీ ఎదురు నిలిపి కొట్లాడారనీ అన్నారు.కేంద్ర ప్రభుత్వం అనాలోచితంగా తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ఈ దేశ ప్రభుత్వ విద్యారంగానికి అత్యంత ప్రమాదకరమైనది అని అన్నారు. విద్యారంగాన్ని ప్రైవేటీకరిస్తూ,అశాస్త్రీయ భావాజాలాన్ని విద్యార్థుల పాఠ్యాంశాలలో జొప్పిస్తూ వారి మెదళ్ళను మొద్దుబారుస్తూ విద్యా కాషాయీకరణకు పూనుకుంటుందన్నారు.

**ప్రభుత్వ ఉన్నతవిద్యను కాపాడండి**
**-ఎం సాయిబాబు,మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకులు,**
**ప్రస్తుత సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షులు**

ప్రభుత్వ ఉన్నత విద్యను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందనీ, ప్రపంచ స్థాయి యూనివర్సిటీలను దేశానికి ఆహ్వానించడం అంటే ఉన్నత విద్యను ప్రైవేటీకరించడమే అన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీలకు సరిపడా నిధులు కేటాయించి నిర్వహించలేని ప్రభుత్వాలు కార్పొరేట్ యూనివర్సిటీలకు స్వాగతం పలుకుతున్నారన్నారు. విద్యా రంగంలో స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థలన్నింటినీ రద్దు చేస్తూ తమ కాషాయ ఎజెండా సాధన దిశగా అడుగులు వేస్తున్నారనీ అన్నారు.జాతీయ స్థాయి గుర్తింపు కలిగిన ప్రభుత్వ కేంద్ర యూనివర్సిటీల్లో మౌళిక సదుపాయాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించాలని అన్నారు.రిజర్వేషన్లు, రీయింబర్స్మెంట్ తీసేసే కుట్రను విద్యార్థులు అర్థం చేసుకొని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఎస్ఎఫ్ఐ నాయకులు వై సుబ్బారావు,మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండపల్లి పావన్,వైవి,మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు గుగులోత్ ధర్మా,జాస్తి రమేష్ బాబు,జి వెంకటేశ్వర్లు,వీరభద్రం, రాఘవులు,మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు లిక్కి బాలరాజు,భూక్యా రమేష్,వెంకట ముత్యం,మల్లయ్య కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి నవీన్, టౌన్ అధ్యక్షులు రామ్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.



## కాసుల వెంకట్-ఉమారాణి దంపతులను పరామర్శించిన పోట్ల

**శామ్, డిసెంబర్01(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం నియోజకవర్గం మున్సిపాలిటీలోని కూలీ లైన్ ఏరియా 34 వ వార్డు నందు టిఆర్ఎస్ నాయకులు కాసుల వెంకట్ సోదరి జయప్రద దేవి ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్సీ, టిపిసిసి సభ్యులు పొట్ల నాగేశ్వరరావు పరామర్శించారు. వారితో పాటు టిపిసిసి సభ్యులు,ఎస్సీ సెల్ కన్వీనర్ జేబీ శౌరి,ఆత్మ కమిటీ చైర్మన్ మోతుకూరి ధర్మారావు, వైరా ఇంచార్జ్, టిపిసిసి సభ్యులు రాందాస్ నాయక్, సీనియర్ న్యాయవాది వెల్లంకి వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు అల్లాడి నర్సింహారావు, స్టీవెన్ లాజరస్ తదితరులు పాల్గొన్నారు.





# రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్

- **కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు**
- **పెనగడపలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా**

**శామ్, డిసెంబర్01(కెరటం ప్రతినిధి)**

రైతుల పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. చుంచుపల్లి మండలం పెనగడప గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ రైతుల పక్షపాతి మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, దేశంలోనే అత్యధిక వరి సాగు చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఉందని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, ఎంపిపి బాదావత్ శాంతి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, తహసీల్దార్ వనమా కృష్ణ ప్రసాద్, డీసీఎస్వో మల్లికార్జున బాబు, డీసీవో నారపోగు వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల మేనేజర్ త్రినాథ్ బాబు, డీటీ కృష్ణ, ఏడీ కరుణశ్రీ, ఎండీవో రమేష్ బాబు, ఎంపీవో సత్యనారాయణ, ఏడి రాజేశ్వరరావు, బ్యాంక్ మేనేజర్ విజయ్, సర్పంచ్ కళావతి, జగదాంబ, కో ఆప్షన్ సభ్యులు ఆరిఫ్ ఖాన్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు కరుణాకర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఉమర్, డైరెక్టర్ నిమ్మల సాగర్, యాకుబ్ ఖాన్, టిఆర్ఎస్ నాయకులు ఎం.ఏ.రజాక్, అచ్చ నాగరాజు, అచ్చ నరేందర్, హమీద్, మన్నే వెంకటేశ్వర్లు, బోడ గణేష్, చెన్నారావు, గుగులోతు కృష్ణ, మన్నే రమేష్, ఉప సర్పంచ్ సంతోష్, శ్రీను, చింతా నాగేశ్వరరావు, పావురాల పుల్లయ్య, నరసింహారావు, ప్రసాద్, స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

**కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వరరావు**

**హేమచంద్రపురంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా**

**శామ్, డిసెంబర్01(కెరటం ప్రతినిధి)**



రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని కొత్తగూడెం నియోజకవర్గ శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు అన్నారు. లక్ష్మీదేవి పల్లి మండలం హేమ చంద్రపురం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు గురువారం ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వనమా మాట్లాడుతూ రైతుల పక్షపాతి మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి భూక్యా సోనా, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, తహసీల్దార్ నాగరాజు, ఏడీ కరుణశ్రీ, ఎంపీటీసీ మూర్తి, సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, కవిత, బలరాం,రైతు సమన్వయ కమిటీ సభ్యులు కృష్ణార్జున రావు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కోటి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్ నాయకులు పాపారావు, ఐక్య సత్యనారాయణ, బాలకృష్ణ, చిన్న, సురేష్, విజయ్, స్థానిక టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.